

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 60 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (19-9-2021) | పేజీలు : 8

janaswaramNEWS | 9642067900


## ప్రజల్లోకి రావడానికి సీఎంకి ధైర్యం లేదు

**- జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



**భీమిలి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, గతంలో పాదయాత్ర చేసిన ఈ సీఎం ఇప్పుడు ప్రజల దగ్గరకు వచ్చే ధైర్యం చేయలేక, ఇంటికే పరిమితమవుతున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్రంలో అధ్వాన్నమైన రోడ్లపై ప్రయాణించి యాక్సిడెంట్లకు గురై చనిపోతున్నాం.. మరమ్మతులు చేయండని ఒకవైపు ప్రజలు డిమాండ్ చేస్తుంటే సీఎం జగన్ మాత్రం సినిమా టికెట్లు అమ్ముకోవడం, మటన్ షాపులు ఏర్పాటు చేయడంపై దృష్టిపెడుతున్నారని చెప్పారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో రోడ్ల దుస్థితిపై చర్చిస్తారని అందరూ అనుకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలా గెలుద్దామనే ప్రణాళికపై చర్చించడం ప్రజల దౌర్భాగ్యమన్నారు. శనివారం భీమిలి నియోజకవర్గ జనసేన కార్యాలయంలో మీడియాతో సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో పార్టీ ప్రధాన

మిగతా 2లో...

# దోషులను శిక్షించే వరకు మీకు అండగా ఉంటాం

**దారుణ హత్యకు గురైన చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్**



**హైదరాబాద్, (జనస్వరం) :** హత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు, దోషికి సరైన శిక్ష పడే వరకు పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. చిన్నారికి జరిగిన దారుణం తనను ఎంతగానో కలచివేసిందని తెలిపారు. అంతా సిగ్గుతో తలదించుకోవాల్సిన ఘటన ఇది అన్నారు. హైదరాబాద్ లోని సైదాబాద్ సింగరేణి కాలనీలో హత్యాచారానికి గురైన ఆరేళ్ల చిన్నారి కుటుంబాన్ని బుధవారం సాయంత్రం ఆయన పరామర్శించారు. ఆ బిడ్డ తల్లిదండ్రులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ "చిన్నారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సభ్య సమాజం మాట్లాడుకో లేని ఘోరమైన సంఘటన ఇది. ఆడుకోవడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లిన బిడ్డ కనబడకుండా పోతే ఆ తల్లిదండ్రు లకు ఏమయ్యిందో అర్థం కాని పరిస్థితి. వినా యక చవితి కావడంతో విగ్రహాల వెంట వెళ్లిందేమోనన్న అనుమానంతో సరూర్ నగర్ ట్యాంక్ బండ్ నుంచి అన్ని ప్రాంతాల్లో వెతికారు. ఒక ఇంటి మీద అనుమానం ఉంది చూడమంటే పోలీసులు సకాలంలో చర్యలు తీసుకోలేకపోయారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు చనిపోయిన బిడ్డకు న్యాయం జర గాలని కోరుకోవాల న్నారు. మంత్రి వర్గంలోని పెద్దలను పంపి బిడ్డను

మిగతా 2లో...


ట్రూ అప్ ఛార్జీలతో ప్రజల నడ్డి విరుస్తున్నారు 3లో

కరెంట్ షాకులొద్దు జగన్ రెడ్డి సారూ.! 4లో

ప్రభుత్వ ఆస్తులను తాకాలంటే భయపడే చట్టం రావాలి 5లో

కార్వేటి నగరాన్ని చారిత్రాత్మక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలి 6లో


## రాష్ట్ర ప్రజల నెత్తిన జగనన్న కరెంట్ షాక్ పథకం

- ట్రూ అప్, సర్దుబాటుల పేరిట రూ. 15 వేల కోట్ల బాదుడుకి రంగం సిద్ధం
- రాబోయే రెండేళ్ల పాటు బాదుడే బాదుడు
- కోవిడ్ కష్టాల్లో ఉన్నా వదిలిపెట్టకుండా ప్రజలపై భారం వేస్తున్నారు
- ఆరు నెలల్లో రూ.50 వేల కోట్ల భారం మోపారు
- వైసీపీ వైరస్ కోవిడ్ ని మించి విధ్వంసం సృష్టిస్తోంది
- రాష్ట్రంలో అభివృద్ధి లేదు.. మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయి
- రాష్ట్ర పరిస్థితులు ఆఫ్ఘనిస్థాన్ ని తలపిస్తున్నాయి
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** రాష్ట్రంలో కరోనా సృష్టించిన విలయం కంటే జగన్ రెడ్డి ప్రభుత్వం సృష్టిస్తున్న కల్లోలమే అధికమని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్రలు చేసి ప్రాధేయపడ్డారని అధికారం ఇస్తే విధ్వంసం సృష్టించారని, గడచిన ఆరు నెలల కాలంలో ప్రజల నెత్తిన రూ. 50 వేల కోట్ల భారం మోపారన్నారు. ఇప్పుడు జగనన్న కరెంటు షాక్ పథకం పేరిట ప్రజల నెత్తిన మరో భారం మోపేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై అదనపు ఛార్జీలు వడ్డిస్తూ నడ్డి విరుస్తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీల భారం తగ్గించకుంటే ప్రజలతో కలసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో

మిగతా 2లో...

# కార్పొరేట్ పాఠశాలల ఫీ'జులుం'

- జిల్లాలో విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ పాఠశాలలు
- మండల, జిల్లా విద్యాశాఖాధికారులు కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారా?
- ఏపీలో పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమిషన్(ఏపీఎస్ఆర్ఎంసీ) నిద్రపోతుందా?
- నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల



**నెల్లూరు, (జనస్వరం) :** విద్య మనిషిని మనిషిగా తయారు చేస్తుంది. విద్య అంటే మానవునిలో దాగి వున్న అంతర-జ్ఞానాన్ని వెలికి తీస్తుంది. విద్య మన ప్రాథమిక హక్కు. మన లోని అత్యున్నత సామర్థ్యాన్ని వెలికి తీసేదే అసలైన విద్య అని మన జాతిపిత మహాత్మాగాంధీ అన్నారు. కానీ ఈ రోజు కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చాయి. తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వాళ్ళని మానసిక క్షోభకు గురిచేస్తున్నాయి. ఇందుకు నిరసిస్తూ నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మాట్లాడుతూ ఏపీఎస్ఆర్ఎంసీ సిఫారసుల మేరకు

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## దోషులను శిక్షించే వరకు మీకు అండగా ఉంటాం

కోల్పోయిన తల్లిదండ్రులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు ఓదార్పు అవసరమని, ఆ కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేయగలమో ఆలోచించి చేయాలని కోరారు.

**- మీడియా బాధ్యతగా వ్యవహరించాలి**

ఇలాంటి సంఘటనలు పదే పదే పునరావృతం కావడం సమాజానికి అంత మంచిది కాదన్నారు. మీడియా కొన్ని సంఘటనలపై ఎక్కువగా ప్రచారం చేసి ఇలాంటి వాటిపై స్పందించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యవహారాల్లో కూడా బాధ్యతగా ఉండాలని, ఏదో ఒక సంఘటనను పట్టుకుని హై లెట్ చేసి వదిలేయకుండా అన్యాయం జరిగినప్పుడు దాన్ని ఎక్కువ మందికి తెలియజేయాల్సిన అవసరం మీడియాపై ఉందన్నారు. సోషల్ మీడియా ద్వారా ఈ ఘటన బయటకు వచ్చింది. జనసేన వీర మహిళా విభాగం నేతలు, విద్యార్థి విభాగం నాయకులు సంపత్ నాయక్‌లు విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు నిందితుడు దొరకలేదని, తమకు న్యాయం జరగలేదని చిన్నారి తల్లిదండ్రులు బాధపడుతున్నారు. బిడ్డ చనిపోయిన బాధలో ఉద్వేగాలు ఎక్కువగా ఉంటాయి. పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలి" అని ఈ సందర్భంగా పోలీసు అధికారులను విన్నవించారు.

## కార్పొరేట్ పాఠశాలల ఫీ'జులుం'

ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో ఫీజులు ఎంత వసూలు చేయాలో నిర్ణయిస్తూ ప్రభుత్వం గత నెల ఆగస్టు లో జీవో 53, 54 తీసుకొచ్చింది. దీనిలో గ్రామ పంచాయతీల పరిధిలోని స్కూళ్లలో ప్రైమరీ విద్యకు రూ.10వేలు, హైస్కూల్ విద్యకు రూ.12వేలుగా నిర్ణయించింది. మున్సిపాలిటీల పరిధిలోని ప్రైమరీ విద్యకు రూ.11వేలు, హై స్కూల్ విద్యకు రూ.15,000లు, కార్పొరేషన్ల పరిధిలో ప్రైమరీ విద్యకు రూ.12,000లు, హై స్కూర్ విద్యకు రూ.18వేలు ఖరారు చేసింది. కానీ కార్పొరేట్ పాఠశాలలు మాత్రం అవేం పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు చెల్లించాల్సిందే అంటూ బలవంతపు వసూళ్లకు దిగుతున్నారు. మొత్తం ఫీజు చెల్లిస్తేనే తరగతులకు అనుమతిస్తామని కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం తేల్చి చెబుతున్నాయి. స్కూల్స్‌లో పెరుగుతున్న కరోనా కేసులు, మరోపక్క ఫీజుల వసూళ్ల కోసం స్కూల్స్ యాజమాన్యాల వేధింపులు తల్లిదండ్రులను బాధపెడుతున్నాయి. ఈ రోజుల్లో కార్పొరేట్ పాఠశాలల్లో విద్య అంటే విద్యార్థులకు కేవలం ఇన్ఫర్మేషన్ మాత్రమే ఇస్తున్నారు, జ్ఞానం ఇవ్వట్లేదు అని, ఈ విధంగా విద్యా వ్యవస్థని నిర్వీర్యం చేస్తున్నారని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా అన్నారు. ఉచిత వైద్య విద్యా విధానం జనసేన మేనిఫెస్టోలో ఒక భాగం అని, ఈ రెండు ఉచితంగా అందించగలిగినప్పుడు పథకాల అవసరం ఉండదని తన అభిప్రాయమన్నారు. జి.ఓ 53, 54 లో పొందుపరిచిన ఫీజులు మూడేళ్ల వరకు అమల్లో ఉంటాయన్నారు. కానీ మొదటి సంవత్సరం లోనే ఈ విధంగా కార్పొరేట్ పాఠశాలలు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తే, ఇంక తరువాత సంవత్సరాలలో ఏ విధంగా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. వీటిని పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ (ఏపీఎస్ఆర్ఎంసీ) పరిశీలించి కార్పొరేట్ పాఠశాలల వారు తీసుకున్న అధిక స్కూల్ ఫీజు వాపస్ ఇప్పించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారన్నారు.

# రాష్ట్ర ప్రజల నెత్తిన జగనన్న కరెంట్ షాక్ పథకం

(మొదటిపేజీ తరువాయి)

మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ "ప్రజల నెత్తిన పన్నుల భారం పథకాల్లో భాగంగా జగనన్న కరెంటు షాక్ పేరిట కొత్త పథకాన్ని ముఖ్యమంత్రి తీసుకువచ్చారు. ఈ విద్యుత్ షాక్ పథకానికి గత ఏడాదే నాంది పలికారు. కోవిడ్ మొదటి వేవ్ సమయంలో విద్యుత్ బిల్లుల్లో శ్లాబులు మార్చి ప్రజల మీద రూ. 5 వేల కోట్ల భారం మోపారు. అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. గత ఏప్రిల్ – మే నెల్లో ఈ అదనపు భారం విద్యుత్ బిల్లుల రూపంలో ప్రజల మీద పడింది. ఈ ఏడాది రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ వాడకంతో సంబంధం లేకుండా బిల్లులు వేసే పద్ధతిని ప్రవేశపెట్టారు. గతంలో అధిక ఛార్జీలు, డిస్కంలు, పంపిణీ సంస్థలకు అయ్యే అదనపు ఖర్చుల్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరించేవి. జగన్ రెడ్డి పాలనలో మాత్రం సర్దుబాటు ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు ఇలా వివిధ రూపాల్లో వడ్డీలతో సహా ప్రజల మీద భారం మోపుతున్నారు. అందుకే జనసేన పార్టీ దీనికి జగనన్న కరెంటు షాక్ పథకంగా నామకరణం చేస్తోంది.

**- నిరంతర ప్రక్రియగా అదనపు బాదుడు**

2014 నుంచి 2019 వరకు వాడుకున్న విద్యుత్ కి ట్రూ ఆప్ ఛార్జీల పేరిట ప్రజల మీద సుమారు రూ. 3690 కోట్ల అదనపు భారం వేస్తున్నారు. దీనితోపాటు 2019–2020కి మళ్లీ అదనపు ఛార్జీల సర్దుబాటు కింద మరో రూ. 2800 కోట్లు కలిపి మొత్తం రూ. 6400 కోట్ల అదనపు వసూళ్లకు రంగం సిద్ధం చేశారు. అక్కడితో ఆగలేదు. 2021–2022 సంవత్సరానికి ఈ ఏడాది వాడే 45000 మిలియన్ యూనిట్ల విద్యుత్ కు ఒక్కో యూనిట్ కి రూ. 2 చొప్పున మరో భారం మోపడం ద్వారా రూ. 9000 కోట్లు ప్రజల మీద పడబోతోంది. మొత్తం కలపి రూ. 15,300 కోట్లు. ప్రజలు కరెంటు వాడకపోయినా, ఫ్యాన్ వేసుకోకపోయినా, ఫ్రిజ్ స్విచ్ ఆన్ చేయకపోయినా, టీవీ చూడకపోయినా రూ.15,300 కోట్లు అదనంగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పరిస్థితి. ఇది ప్రభుత్వం చెబుతున్నట్టు ఈ నెలకో, రానున్న 8 నెలలకో కాదు. దీన్ని ఒక నిరంతర ప్రక్రియగా రాబోయే రెండేళ్లు విద్యుత్ నియంత్రణ మండలి ముసుగులో వసూలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది.

**- కేంద్రం తక్కువకిస్తుంటే ఎక్కువకు ఎందుకు కొంటున్నారు?**

ఈ వసూళ్లలో కూడా జగన్ రెడ్డి అవినీతి దాగి ఉంది. కేంద్ర ప్రభుత్వం నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ తో సహా అన్ని రాష్ట్రాలకు యూనిట్ విద్యుత్ రూ. 2.70 పైసలకు అందిస్తుంటే జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలు, విద్యుత్ సంస్థల తగ్గర నుంచి యూనిట్ రూ. 5.50 పైసల నుంచి రూ. 8 వరకు కొనుగోలు చేస్తున్నారు. అలా ఎందుకు కొంటున్నారని జనసేన పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నాం. కేంద్రం తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేస్తున్నప్పుడు వారి దగ్గర కొనకుండా ప్రయివేటు విద్యుత్ సంస్థల దగ్గర కొనుగోలు చేయడం వెనుక వేల కోట్ల రూపాయల అవినీతి దాగి ఉందని అర్థమవుతోంది. ప్రజాధనాన్ని లూటీ చేసి ప్రజల్ని వంచిస్తున్నారనేది నిజం. ప్రతి యూనిట్ కి రూ.1.23 పైసలు అదనంగా చెల్లించాలి.

దీనికి సర్దుబాటు ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, వడ్డీలు అదనం. ఎప్పుడో 5 సంవత్సరాల క్రితం వాడిన విద్యుత్ కి ఇప్పుడు ట్రూ అప్ ఛార్జీలు ఎందుకు చెల్లించాలో రాష్ట్ర ప్రజలకు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఈ అదనపు ఛార్జీల వల్ల సామాన్యుల మీద మాత్రమే కాదు రైతుల మీద కూడా అదనపు భారం పడబోతోంది. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని పదే పదే చెప్పిన ముఖ్య మంత్రి రైతాంగం మొత్తం మీద అదనపు భారం మోపేందుకు సిద్ధమయ్యారు. వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. ఇక అద్దె ఇళ్లలో ఉండేవారు అయితే చాలా గందరగోళానికి, భయానికి గురవుతున్నారు. ఐదు సంవత్సరాల క్రితం ఎవరో వాడిన బిల్లులకు ఇప్పుడు అదనపు భారం వీరు ఎందుకు చెల్లించాలి..? యజమానులు బిల్లులు ఎంత వస్తే అంత కట్టమంటున్నారు. వారు ఏ విధంగా చెల్లిస్తారు..?

**- వైసీపీకి అవకాశం ఇచ్చిన ఫలితం ఇది**

రాష్ట్రంలో కరోనా సృష్టించిన కల్లోకలం కంటే జగన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ వైరస్ సృష్టించిన కల్లోలమే ఎక్కువ ఉంది. ఇసుక లేక 70 నుంచి 80 లక్షల కుటుంబాలు ఉపాధి కోల్పోయాయి. పెట్టుబడులు రాక, పరిశ్రమలు లేక 32 లక్షల మంది యువత నిరుద్యోగులుగా మారిన పరిస్థితి. కరోనా వల్ల కూడా ఇంత విధ్వంసం జరగలేదు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇచ్చినందుకు 80 లక్షల మంది ఉపాధి కోల్పోయారు. వైసీపీకి అవకాశం ఇచ్చినందుకు పాపానికి రాష్ట్రం ఇంత విధ్వంసానికి గురవ్వాలా? జరుగుతున్న పరిస్థితుల్ని ప్రజలు గమనించాలి. ఇదేమని అడిగితే మాట్లాడితే రాష్ట్రంలో విద్యుత్ వాడకం పెరిగిందని చెబుతున్నారు. 2019–2020 సంవత్సరాల్లో విద్యుత్ వాడకం పెరగలేదు. అదనపు కొనుగోళ్లు లేవు. అమ్మకాలు లేవు. గతంలో కుదుర్చుకున్న ఎంఓయూ ప్రకారం 41,608 మిలియన్ యూనిట్ల వాడకం ఉంటే జరిగిన వాడకం 37, 166 మిలియన్ యూనిట్లే. రాష్ట్ర ప్రజలు 4 వేల మిలియన్ యూనిట్లు తక్కువ విద్యుత్ వినియోగించారు. మీరు చెబుతున్న అదనపు వాడకం ఎక్కడ ఉందో సమాధానం చెప్పాలి.

**- వైసీపీది సంక్షోభ పాలన**

గత ఆరేడు నెలల్లో పన్నుల రూపంలో రూ. 50 వేల కోట్ల భారం మోపారు. జి.వొ. 198 పేరిట ఇంటి పన్నుల రూపంలో రూ. 15 వేల కోట్లు, విద్యుత్ సర్దుబాటు ఛార్జీల రూపంలో రూ. 15,300 కోట్లు, మద్యం అమ్మకాలను ప్రోత్సహించి రూ. 20 వేల కోట్ల భారం ప్రజల నెత్తిన వేశారు. ఇది వాస్తవం కాదా? సంక్షేమ పాలన అందిస్తారనుకుంటే ప్రజల నెత్తిన పన్నులు, ఛార్జీల భారం పాలన అందిస్తున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కాదు సంక్షోభ పాలన నడుస్తోంది. మీకు ఇదే చివరి అవకాశం అని గుర్తు పెట్టుకోవాలి. వైసీపీ ప్రభుత్వం మీద ప్రజల తిరుగుబాటు తప్పదు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇంటి పన్నులు, కరెంటు బిల్లుల పేరుతో వాయింపుడు పథకాలు పెట్టింది..

**- ఉత్తమ తాలిబన్ నాయకుడు మీరే అవుతారు**

అసలు జగన్ రెడ్డి పాలించాల్సింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాదు ఆఫ్ఘనిస్థాన్. అక్కడ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మహిళల మీద దాడులు ఉంటాయి. అదే సమయంలో అభివృద్ధికి వ్యతిరేకంతో కూడిన పాలన సాగుతుంది. అదే తరహా పాలన ఆంధ్రప్రదేశ్ లో కొనసాగుతోంది. ఎక్కడపడితే అక్కడ మహిళల మీద దాడులు జరుగుతున్నాయి. అభివృద్ధి అన్న మాటే లేదు.

ఆయన ఆఫ్ఘనిస్థాన్ ని పాలిస్తే మంచి తాలిబన్ నాయకుడిగా పేరు వస్తుంది. వాడని విద్యుత్ కి ఛార్జీల మోత మోగిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు. కచ్చితంగా పోరాటం చేస్తారు. ప్రజా ఉద్యమాలు తీవ్రమయ్యే పరిస్థితులు ఏర్పడతాయి. విద్యుత్ ఛార్జీల వ్యవహారంలో ప్రభుత్వం తన నిర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే ప్రజలతో కలసి ప్రభుత్వం మీద పోరాటం చేస్తాం" అన్నారు.

## ప్రజల్లోకి రావడానికి సీఎంకి ధైర్యం లేదు

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శులు టి.శివ శంకర్, బొలిశెట్టి సత్య, శ్రీ పాలవలస యశస్వి, పీఏసీ సభ్యులు కోన తాతారావు, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జు పంచకర్ల సందీప్ పాల్గొన్నారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై జనసేన పార్టీ చేపట్టిన డిజిటల్ క్యాంపెయిన్ కు కనివిని ఎరుగని తీరిలో స్పందన వచ్చింది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు లక్షలాది మంది జనసైనికులు, వీర మహిళలు తమ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిని ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సోషల్ మీడియా ప్లాట్ ఫాంపై మూడు రోజుల పాటు చేసిన ఈ కార్యక్రమం ఇండియాలోనే నెంబర్ వన్ గా ట్రెండింగ్ అయ్యింది. ఈ రెండేళ్లలో రోడ్ల మరమ్మతుల కోసం రూ.14 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని ప్రభుత్వం చెప్పడం ఒక అభూతకల్పన. ఇప్పటికైనా ప్రభుత్వం అనవసరమైన ఖర్చులను పక్కనపెట్టి ప్రజలకు అవసరమైన రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో అక్టోబర్ 2వ తేదీన రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక రోడ్డును ఎంపిక చేసుకొని శ్రమదానం కార్యక్రమం ద్వారా రోడ్డు మరమ్మతు పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. రోడ్ల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో కరెంటు ఛార్జీలు, మున్సిపల్ పన్నులు, చెత్త పన్ను, మహిళలను ఈ ప్రభుత్వం ఎలా మోసం చేస్తోందనే అంశాలపై పోరాటం చేయబోతున్నామని తెలిపారు.

**మరో రెండు రోజులపాటు ఉత్తరాంధ్రలో పర్యటన**

కార్యకర్తల్లో ధైర్యం నింపి వారి కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా జనసేన పార్టీ బీమా పథకాన్ని తీసుకొచ్చిందని తెలియజేశారు. దేశంలో ఏ ఇతర పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇలాంటి పాలసీ తీసుకురాలేదని తెలిపారు. దురదృష్టవశాత్తు భీమిలి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు జనసేన క్రియాశీలక సభ్యులు త్రినాధ్, ఈశ్వరరావులు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను పరామర్శించాలని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇవాళ ఆ కుటుంబాలను పరామర్శించి రూ.5 లక్షల బీమా చెక్‌లు అందించాం. పార్టీ సంస్థాగతంగా బలోపేతం అవుతోందన్నారు.

**కార్యకర్తల యోగక్షేమాలు ఆలోచించే నేత పవన్ కళ్యాణ్**

జనసేన క్రియాశీలక సభ్యుడు మువ్వల ఈశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం బోయపాలెం గ్రామానికి చెందిన ఈశ్వర రావు కుటుంబాన్ని జనసేన పి.ఏ.సి. ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ శనివారం సాయంత్రం పరామర్శించారు. ఈశ్వర రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తల్లి అర్జునమ్మ, సోదరుడు సంతోష్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ పక్షాన రూ.5 లక్షల బీమా చెక్కును అందచేశారు. క్రియాశీలక సభ్యులకు పార్టీ రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించింది. అలాగే భీమిలి నియోజకవర్గంలోని మధురవాడ దోబీ కాలనీలోని పెంటతాడి త్రినాథ్ జనసేన క్రియాశీలక సభ్యులు. నిర్మాణ కూలీగా పని చేసేత్రినాథ్ ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మనోహర్ పరామర్శించారు. త్రినాథ్ తల్లి లక్కమమ్మ కు రూ.5 లక్షలు చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు టి. శివశంకర్, బొలిశెట్టి సత్య, పాలవలస యశస్వి, పీఏసీ సభ్యులు కోన తాతారావు, పార్టీ కోశాధికారి ఎ.వి. రత్నం, రాష్ట్ర కార్యదర్శులు గడసాల అప్పారావు, బోడపాటి శివదత్, అధికార ప్రతినిధులు సుందరపు విజయ్ కుమార్, పరుచూరి భాస్కర రావు, డాక్టర్స్ సెల్ ఛైర్మన్ బొడ్డేపల్లి రఘు, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ సందీప్ పంచకర్ల, చోడవరం ఇంఛార్జ పీవీఎస్ఎన్ రాజు, న తదితురులు పాల్గొన్నారు.

# "ఆరెకటిక"ల పొట్టకొడితే సహించేది లేదు

## విజయవాడ నగర సహాయ కార్యదర్శి సాబింకర్ నరేష్




**విజయవాడ (జనస్వరం) :** మటన్ మార్ట్ లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, ఆరెకటికల జీవనోపాధిపై భారం పడేలా చేస్తే సహించేది లేదని విజయవాడ నగర సహాయ కార్యదర్శి సాబింకర్ నరేష్ అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 రోజుల క్రితం సీఎం జగన్ రెడ్డి మటన్ మార్ట్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారని, ఆరెకటికలు స్వతంత్రం రాక ముందు నుంచి తాతలు ముత్తాతలు వృత్తిని జీవనోపాధిగా చేసుకొని లక్షల మంది జీవిస్తున్నారని తెలిపారు. వారి జీవనోపాధి మీద దెబ్బ కొట్టే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఏపీలోని ఆరెకటిక మొత్తం ఏకమై సీఎం ఇంటి ముట్టడి చేస్తామని హెచ్చరించారు. రేయనకా పగలనకా తేడా లేకుండా వివిధ జిల్లాలో వెళ్లి ఎక్కడ సంత జరుగుతాయో అక్కడ మంచి ఆరోగ్యకరమైన పొట్టేళ్లని కొనుగోలు చేసి రవాణా చార్జీలు చెల్లించి టోల్ గేట్ చార్జెస్ చెల్లించి కబేలలో డాక్టర్ సమక్షంలో మున్సిపాలిటీ వాళ్లకి ఒక మేకకి 15 రూపాయలు స్లాటర్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఒక్క విజయవాడ నగరంలోని సుమారు 1200 మాంసం దుకాణాలు ఉంటే ఒక్క ఆదివారం ఒక్క రోజు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ.50000లు అని తెలియజేశారు. మిగతా రోజుల్లో రోజుకి సుమారు రూ.10000లు వస్తుందని, నెలకి ప్రభుత్వానికి సుమారుగా రూ.6 లక్షలు టాక్స్ రూపంలో చెల్లిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్లో మిగతా 13 జిల్లాల్లో సుమారుగా రూ.30 లక్షలు టాక్స్ రూపేనా ప్రభుత్వానికి మేము చెల్లిస్తున్నామనీ, ఒక సంవత్సరానికి సుమారు 5 కోట్ల రూపాయల టాక్స్ కేవలం మాంసం అమ్మకాల మీద ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని తెలిపారు. అలాంటి మా నోరు కొట్టాలని ప్రభుత్వం చూస్తే మేము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మళ్లీ ఇది కాక దుక్క కత్తి లైసెన్స్ నిమిత్తం సుమారు రెండు వేల రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని తెలిపారు. కరోన మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో కూడా ప్రభుత్వం మమ్మల్ని ఏ విధంగా కూడా ఆదుకోలేదన్నారు. ఇప్పుడు ఈ దిమాక్ లేని ప్రభుత్వం కులాల మీద, కుల వృత్తి వ్యాపారుల మీద అవగాహన లేని సలహాదారుల మాట విని ఆరెకటిక జీవనోపాధి మీద దెబ్బ కొట్టే విధంగా నిర్ణయాలు తీసుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. స్థానిక విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఎన్నికల ముందు ఆరెకటిక కులాన్ని ఆదుకుంటామని, సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ప్రభుత్వం మా జీవనోపాధి మీదే దెబ్బ కొట్టే విధంగా నిర్ణయాలు తీసుకుంటే స్పందించకుండా ఏం చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ సమస్య తన సమస్యగా తీసుకొని ముఖ్యమంత్రితో మాట్లాడి ఈ సంచార మాంసం కొట్టు వాహనాల్ని విజయవాడ లోనే కాదు ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ కూడా పెట్టకుండా మంత్రి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి ప్రభుత్వాన్ని నడిపించడానికి డబ్బులు లేవంటున్నారు. కనుక నెలకు రూ.100లు చందా ఇమ్మంటే సంతోషంగా ఇస్తామన్నారు. అంతేకానీ మా నోటి కాడ కూడు లాక్కో వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక జిల్లా నాయకులు కోవెలకారు.రాకేష్ జీ, బిజెపి ఓబీసీ మోర్చా సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్, సోనీ భాయ్, శ్రీనివాసరావు, రఘు, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి భారీ చేరికలు



**ఏలూరు, (జనస్వరం) :** ఏలూరు నియోజకవర్గములో తెలుగుదేశం పార్టీ నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు జనసేనపార్టీ ఏలూరు ఇంఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జనసేనపార్టీ కండువాలు కప్పుకున్నారు. స్థానిక 1వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతలు నచ్చి జనసేన పార్టీలోకి చేరడం మంచి శుభపరిణామమన్నారు. అలాగే రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆశయాలు, సిద్దాంతలును ప్రజల్లోకి తీసుకెళ్లి పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కాశీ నరేష్, మండల అధ్యక్షులు వీరంకి పండు, సిటీ వైడ్ ఫాన్స్ అధ్యక్షులు దోసపర్తి రాజు, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

# ట్రూ అప్ ఛార్జీలతో ప్రజల నడ్డి విరుస్తున్నారు

## చిత్తూరు జనసేనపార్టీ సంయుక్త కార్యదర్శి కీర్తన



**తిరుపతి (జనస్వరం) :** ప్రజలు కరోనా ప్రభావంతో ఆర్ధికంగా చితికి పోయి, అతి కష్టం మీద బతుకుబండిని లాగుతున్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితులు కొద్దిగా మెరుగుపడుతోందని చిత్తూరు జనసేనపార్టీ సం యుక్త కార్యదర్శి కీర్తన అన్నారు. ఆమె పత్రికాముఖంగా మాట్లాడుతూ ఈ స్థితిలో ప్రజలను ప్రభుత్వాలు ఆదుకోవాలని అలా కాక, ఏపీ ప్రభుత్వం ట్రూఅప్ చార్జీల పేరుతో కరెంట్ బిల్లు పెంచి పెను భారం మోపింది. నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ సంస్థకి నష్టాలు వచ్చాయని, ఆ నష్టాలను ప్రజల నుంచే వసూలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం, వసూళ్ళకు పూనుకోవడం హేయమైన చర్య. ప్రతి యూనిట్ పైన రూ.1.23 అదనపు భారం, 8 నెలల పాటు వేయబోతున్నారు. దీని వలన సామాన్యులకి, మధ్య తరగతి ప్రజలపై విపరీతంగా భారం పడింది. గతంలో అధిక ఛార్జీలు, డిస్కంలు, పంపిణీ సంస్థలకు అయ్యే అదనపు ఖర్చుల్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరించేవి. అలా కాక ఇప్పుడు ఆ భారాన్ని ప్రజలపై వేయడం భావ్యం కాదు. మరియు ప్రజలు చెల్లించే స్థితిలో లేరు. కావున తక్షణమే పెంచిన ట్రూ అప్ ఛార్జీలను ఉపసంహరించి నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అంగరంగవైభవంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



**పార్వతీపురం, (జనస్వరం) :** పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం, మిర్తివలస గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు అధ్యక్షతన అంగరంగ వైభవంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా మిర్తివలస గ్రామం మొత్తం జనసైనికులతో ఊరేగింపుగా కవాతు జరిపి అనంతరం బాబు పాలూరు చేతుల మీదుగా జెండా వందనం కార్యక్రమం జరిగింది. తదుపరి వివిధ నియోజకవర్గాల జనసేన నాయకులు మాట్లాడారు, అనంతరం బాబు పాలూరు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసమతుల్యత పాలన చూసి విసిగిపోయి కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టారు. ఆయన స్ఫూర్తితో మేము అంతా ఆయన వెంట నడుస్తున్నాము. ఆయనని నమ్మి ఈరోజు కొన్ని లక్షల మంది యువత పోరాటం చేయడానికి ముందుకు వస్తున్నారు. అలాగే ఆయనకు అండగా ఉండడానికి వస్తున్నారు. యువత రాజకీయంలోకి రావాలి అని, యువత రేపటి భవిష్యత్తు అని యువత కోసం ఆయన అండగా నిల్చున్నారన్నారు. ముందు నా సొంత గ్రామం, నేను పుట్టిన గ్రామం అయిన మిర్తివలస నుండే మార్పు మొదలు అవ్వాలని అప్పుడే మండలం ఆ తర్వాత జిల్లా మొత్తం మార్పు మొదలు అవుతుందని తెలియజేసారు. 2024లో జనసేనాని పవన్ కళ్యాణ్ ఖచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారని, ఒక్క పిలుపుతో వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా విచ్చేసిన ప్రతి ఒక్క జనసైనికుడికి, అలాగే ప్రతి ఒక్క నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గం నాయకులు, బొబ్బిలి నియోజకవర్గం నాయకులు, కురుపాం నియోజక వర్గం నాయకులు, జనసైనికులు తదితురులు భారీగా పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలి

## జిల్లా కలెక్టరేట్కి వినతి పత్రం అందించిన మచిలీపట్నం జనసేన నాయకులు



**మచిలీపట్నం, (జనస్వరం) :** ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మచిలీపట్నం జనసేన పార్టీ మచిలీపట్నం నియోజక వర్గం ఇంఛార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద నిరసన తెలియజేసి అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోన కష్ట కాలంలో సామాన్యులకు కరెంట్ బిల్ కట్టటం కష్టంగా ఉన్న కాలంలో నాలుగు సంవత్సరాలు ముందు వాడిన కరెంట్ యూనిట్లను రాష్ట్ర ప్రభుత్వం లెక్కగట్టి ట్రూ అప్ ఛార్జీల పేరిట ప్రతీ యూనిట్ పై ఒక రూపాయి ఇరవై మూడు పైసలు అదనంగా వసూలు చేయడం అమానుషమని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల జగన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని అదీ చాలదు అన్నట్లు ఫిక్సడ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు విద్యుత్ సుంకంతో పాటు ఇప్పుడు కొత్తగా ఈ ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారం అంతా సామాన్యులపై వేయటం సరైన నిర్ణయం కాదని తెలిపారు. నష్టాల్లో ఉన్న కరెంట్ బోర్డును సవరించాలంటే ప్రభుత్వం నుంచి రావాలిసిన బకాయిలు పెడితే సరిపోతుందని, సామాన్యులపై ఈ భారం మోపడం సరైన నిర్ణయం కాదని, త్వరితగతిన ఈ ఛార్జీలను నియంత్రించవలసినదిగా జనసేన పార్టీ తరుపున మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరుపున కోరుచున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, నాలుగోవ డివిజన్ కార్పొరేటర్ ఛాయాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు ఒంపుగడవల చౌద రి, మండల అధ్యక్షుడు గల్లా తిమోతి, బొమ్మసాని నరేష్ వివిధ డివిజన్లో ఇంఛార్జ్లు ఎండి సమీర్, వడ్డీ చిరంజీవి, లంక శ్రీని వాస్, కర్రి మహేష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్త డ్రైనేజి, ప్రజల అవస్థలు

## పట్టించుకోని అధికారులు : నగరిపాటి మహేష్



**కడప, (జనస్వరం) :** ఇటీవల కురిసిన స్వల్ప పాటి వర్షాలకు రైల్వే కోడూరు నియోజకవర్గం లోని వెంకటరెడ్డి పల్లి దళితవాడలో సరైన రోడ్లు లేని కారణంగా చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయి అనేక మంది టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి అనేక విష జ్వరాలు బారిన పడి తీవ్ర అనారోగ్యా పాలవుతున్నారు. ఈ క్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు పాత్రికేయులకు తెలియ జేస్తూ తమ గ్రామంలో పారిశుద్ధ్య లోపం వల్ల, త్రాగునీరులో మలి నాలు అధిక మోతాదులో వస్తు0డటం వలన అనారోగ్య పాలైన వాళ్ళల్లో, తమతో పాటు తమ కుటుంబ సభ్యులు కూడా ఉన్నాం్నారు. పిల్లలు, పెద్దలు వృద్ధులు అనే తేడా లేకుండా విష జ్వరాలు బాధిస్తున్నాయని వాపోయారు. గతంలో ఇలా జరగొచ్చని ముందే హెచ్చరించారు. కానీ ఆ విష యాన్నీ పట్టించుకోని అధికారులు పెడచెవిన పెట్టారు. ఇప్పటికైనా తక్షణమే ఆరోగ్య పరమైన రక్షణ చర్యలను చేపట్టాలని తాగునీటినీ పరీక్షించాలని కోరారు. అలాగే మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. లేనిచో పారిశుద్ధ్యంపై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా నగరపాటి మహేష్ తెలియజేశారు.

## కరెంట్ బిల్లులు బాదుడే బాదుడు

### రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముకరం చాంద్



**రాజంపేట (జనస్వరం) :** కరెంట్ బిల్లు బాదుడుతో వైసీపీ సర్కార్ కొత్త షాక్ ఇస్తోందని జనసేన రాష్ట్ర కార్యదర్శి రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జ్ ముకరం చాంద్ అన్నారు. చిట్వేలి మండల కేంద్రంలో మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు జగన్మోహన్ రెడ్డి సర్కార్ కొత్త షాక్ ఇస్తుందని ముకారంచాంద్ తీవ్రంగా ధ్వజమెత్తారు. నిరంతర ప్రక్రియగా అదనపు వసూళ్లుకు ఆరు సార్లు విద్యుత్ పెంచి 11500 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే ఎలాంటి ఛార్జీలు పెంపు చేయమని అప్పట్లో హామీ ఇచ్చి ఇప్పుడు ఆ హామీని విస్మరించారని ఎద్దేవా చేశారు. మాదాసు నరసింహులు, పురం సురేష్ మాట్లాడుతూ ఇళ్లల్లో దీపాలు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని విద్యుత్ ఛార్జీలు బిల్లు చూసి ప్రజలు భయపడుతున్నారని అన్నారు. కరెంటు వంక చూస్తేనే షాక్ కొట్టేలా బిల్లులు వస్తున్నాయని ప్రజలు లబోదిబోమంటున్నారు. బిల్లు చూస్తే ఇప్పుడు వేల రూపాయలు కరెంట్ బిల్లులు వస్తున్నాయి. సామాన్య ప్రజలు వీటిని ఎలా చెల్లిస్తారని మాదాసు నరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు నరసింహులు, పురం సురేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరించిన శీలం శెట్టి లక్ష్మయ్య



**బద్వేల్, (జనస్వరం) :** కడప జిల్లా బద్వేల్ నియోజవర్గం పోరుమామిళ్ల మండలం మామిళ్ల పంచాయతీలో ఉన్న గాంధీ బొమ్మ సెంటర్లో మండల ఇంఛార్జ శీలం శెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బద్వేల్ నియోజవర్గం నాయకులు బసవి రమేష్ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు తెలియజేస్తామని చెప్పారు. మండల ఇంఛార్జ్ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి గడప తిరిగి పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమములో నరసింహ, శ్రీను, మల్లి, హరిప్రసాద్, మహేష్, ఇమ్రాన్ మరి జనసైనికులు పాల్గొని విజయవంతం చేశారు.

# కరెంట్ షాకులొద్దు జగన్ రెడ్డి సారూ.!

### కృష్ణా జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్

**కృష్ణా, (జనస్వరం) :** పెరిగిన కరెంట్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు పేరిట అదనంగా వసూలు చేసిన, చేస్తున్న కరెంట్ ఛార్జీల గురించి వ్యతిరేకిస్తూ కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ జనసేన పార్టీ తరుపున జగ్గయ్యపేట పట్టణంలో గల స్థానిక బస్ డిపో లోని విద్యుత్ కార్యలయంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజినీర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోన కష్ట కాలంలో సామాన్యులకు కరెంట్ బిల్ కట్టటం కష్టంగా ఉన్న కాలంలో నాలుగు సంవత్సరాలు ముందు వాడిన కరెంట్ యూనిట్లను రాష్ట్ర ప్రభుత్వం లెక్కగట్టి ట్రూ అప్ ఛార్జీల పేరిట ప్రతీ యూనిట్ పై ఒక రూపాయి ఇరవై మూడు పైసలు అదనంగా వసూలు చేయడం అమానుషమని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల జగన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని అదీ చాలదు అన్నట్లు ఫిక్సడ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు విద్యుత్ సుం కంతో పాటు ఇప్పుడు కొత్తగా ఈ ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారం అంతా సామాన్యులపై వేయటం సరైన నిర్ణయం కాదని తెలిపారు. నష్టాల్లో ఉన్న కరెంట్ బోర్డును సవరించాలంటే ప్రభుత్వం నుంచి రావాలిసిన బకాయిలు పెడితే సరిపోతుందని, సామాన్యులపై ఈ భారం మోపడం సరైన నిర్ణయం కాదని, త్వరితగతిన ఈ ఛార్జీలను నియంత్రించవలసినదిగా జనసేన పార్టీ తరుపున మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున కోరుచున్నామని ఆయన తెలిపారు.



అదే విధంగా పట్టణంలో గల పలు వార్డుల్లో వీధి లైట్లు, ట్రాన్స్ ఫార్మర్స్ మీద కూడా సరైన దృష్టి పెట్టవలసినదిగా జనసేన పార్టీ తరుపున కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల్, రాం, హరీష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ లీగల్ సెల్ కమిటీ ఆత్మీయ సమావేశం

**తిరుపతి (జనస్వరం) :** తిరుపతిలో జనసేన పార్టీ లీగల్ సెల్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ సాంబ శివప్రతాప్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఎవరైనా తప్పుడు కేసులు బనాయిస్తే, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు లీగల్ సెల్ ఎప్పుడు వెన్నంటే ఉండి వారి సంరక్షణ కొరకు కృషి చేస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణలను ఉద్దేశించి పార్టీ అభివృద్ధి కొరకు అందరం కలిసి శాయశక్తులా కృషి చేయాలని, జనసేన పార్టీకి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు. అదేవిధంగా తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేసి రేపు రాబోయే ఎలక్షన్లలో పవన్



కళ్యాణ్‌ని సీఎంగా చేయడమే మన లక్ష్యమని దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్టేట్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ సాంబ శివప్రతాప్, పీఏసీ సభ్యులు జిల్లా అధ్యక్షులు, డా.పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్, జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ అలుగురి అమర్ నారాయణ, వైస్ ప్రెసిడెంట్ కంచి శ్యామల, కొమ్మిట్ట నాగరాజు, లీగల్ సెల్ అధికార ప్రతినిధులు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకుమమత కత్తి, ఆకెపాటి సుభాషిణి, డా.బాబు సింగరి, జిల్లా నాయకులు, రాజేష్ యాదవ్, హేమ కుమార్, సుమన్ రాయల్, బీగల అరుణ, మధులత ఆనంద్, కృష్ణయ్య, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# రోడ్లు బాగుచేయించండి సారూ..!

### జనసేన ఆధ్వర్యంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత




విజయవాడ, (జనస్వరం) : విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో స్పందనలో భాగంగా విజయవాడ మున్సి పల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ కి రోడ్ల మరమ్మతులు చేయాలని నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని జనసేన పార్టీ నాయ కులు వినతిపత్రం సమర్పించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నగరంలోని ప్రధాన రహదారులు, అంత ర్గత రహదారులకు మరమ్మతులు చేపట్టి నూతన రోడ్ల నిర్మాణాన్ని చేయాలని కోరా రు. రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న విజయ వాడ నగరానికి నిత్యం లక్షలాది మంది ప్రజలు అనేక అవసరాల నిమిత్తం వచ్చి వెళుతూ ఉంటారు. రాజధాని నగరం అయి నందున ఈ నగరం యొక్క పేరు ప్రతిష్ట లను పెంచవలసినటువంటి బాధ్యత అం దరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా విజయ వాడ నగరంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు తీవ్రంగా దెబ్బతిని గోతుల మయంగా మారాయని తెలియజేసారు. ప్రజలు గోతులు పడ్డ రోడ్ల వల్ల తీవ్ర ఇబ్బ ందులు పడుతున్నారని, తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించి అవసర మైన ప్రతి ప్రాంతం నందు నూతన రోడ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు. సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు విజయవాడ నగరంలో అనేక ప్రాంతాల్లో జనసేన పార్టీ నాయకులు రోడ్లను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనేక ప్రాంతాల్లో రోడ్లు పాక్షి కంగా, పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితులను గమనించినట్లు తెలియజేశారు. అదే విధంగా ఆయా ప్రాంతాలను సందర్శిస్తూ ప్రజల ఇబ్బందులను తెలియజేశారు. గోతు లు పడ్డ రోడ్ల వల్ల వాహనాలు పాడైపోతు న్నాయని, నీరు నిలిచి పోయినప్పుడు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఆటోలు నడపడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వేగంగా రహదారుల మరమ్మతులు చేపట్టి అవసర మున్న ప్రతిచోట కూడా నూతన రోడ్ల నిర్మాణం తక్షణమే చేపట్టవలసిందిగా కోరు తున్నామన్నారు. అధికార పార్టీ నాయకులు విజయవాడలో 600 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపడుతున్నామని పదేపదే చెబుతు న్నారని.. గోతులు పడ్డ రోడ్లకు మరమ్మతు లు చేపట్టేందుకు ముందుకు రాని అధికార పార్టీ నాయకులు విజయవాడ నగర అభివృద్ధి ని ఏ విధంగా చేస్తారో ప్రజలకు, జనసేన పార్టీ నాయకులు కూడా సందేహం గా ఉందన్నారు. నిజాయితీ గలి గిన అనుభవం ఉన్నటువంటి యువ ఐఏ ఎస్ అధికారిగా ఉన్న మీరు తప్పక ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

**సమస్యగా ఉన్న రోడ్ల వివరాలు :**

నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి చిట్టినగర్ ప్రాంతం వరకు, సితార సెంటర్ కూడలి వద్ద, విద్యాధరపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, చర్చి సెంటర్ వద్ద నుండి 16 అంతస్థుల బిల్డింగ్ ఊర్మిళ నగర్ సెంటర్ వరకు, కరెంట్ ఆఫీస్ రోడ్డు, అరండల్ పేట, సత్యనారాయణపురం, గుణదల, బెంజ్ సర్కిల్ వద్ద విగ్రిల్ రోడ్డు, ఐదో నెంబర్ రూట్, సింగ్ నగర్ ప్రధానంగా తమ దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసేన విజయవాడ నగర ఉపా ధ్యక్షులు వెన్న శివశంకర్, కార్యదర్శులు వెవిన నాగరాజు, కొరగంజి వెంకటరమణ, ధార్మిక మండలి సభ్యులు తమ్మిన రఘు, బొలిశెట్టి వంశీ, కోపిశెట్టి వెంకటేశ్వరరావు, పొట్నూరి. శ్రీను, కె.సాంబ, పీ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను తాకాలంటే భయపడే చట్టం రావాలి

### జనసేన నాయకులు యుగంధర్ పొన్నాల



**చిత్తూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు యుగంధర్ పొన్నాల వెదురు కుప్పం మండలం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చికాపల్లం పంచాయతీ, పచ్చికాపల్లం డంపింగ్ యార్డు పక్కన ఎర్ర బంగారాన్ని రెండు జెసిబిలు, కొన్ని టిప్పర్ లలో సరఫరా చేసి, గతవారంలో ఒక కోటి రూపాయలు ఆదాయం పొందిన వారు, ఎంతటి వారైనా, ఏ అధికారి అయినా వారి మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరికైనా మట్టి అవసరమైన, మరి ఇంకేదీ ఆవశ్యకత అయినా సచివాలయం గాని లేదా మండల తహసీల్దార్ ద్వారా అనుమతి తీసుకొని లాయల్‌గా, లీగల్గా పంచాయతీకి ఆదాయం చేకూరే విధంగా చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రకృతి సంపదను దోచుకునేవారు దేశద్రోహులుగా మిగిలి పోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి సంపద, ప్రజాధనం దుర్వినియోగం అవ్వకూడదని తెలిపారు. అక్రమార్కులను విజ్రామార్కులుగా చేయకండని తెలియజేసారు. ప్రభుత్వ ఆస్తులంటే భయపడే చట్టం రావాలని తెలియజేశారు. జేసీబీలు, టిప్పర్ల మీద కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. నేటి రాజకీయ వ్యవస్థలో సామాజిక రాజకీయ వ్యవస్థను అవలంబించాలని కోరారు. జనసేన పార్టీ ఉన్నది సేవకే గాని సంపాదనకు కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కోలారు వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కిషోర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి సతీష్, నియోజకవర్గం సమన్వయ కర్త రాఘవ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రూ అప్ విద్యుత్ ఛార్జీల పెంపు దుర్మార్గపు చర్య

### అనంతపురం జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు జయరామి రెడ్డి



**అనంతపురము, (జనస్వరం) :** ట్రూ అప్ ఛార్జీల మోత దుర్మార్గపు చర్య. విద్యుత్ ఛార్జీల పెంపు సామాన్యులకు పెనుభారం. సీఎం వైఎస్ జగన్‌రెడ్డికి పాలన చేతకాకనే ఛార్జీలమోత మోగిస్తున్నారని అనంతపురం జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటి మద్ది జయరామిరెడ్డి ప్రభు త్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ విద్యుత్తు వినియోగదారులపై ట్రూ అప్ ఇంధన చార్జీల సర్దుబాటు పేరుతో ప్రతి యూనిట్‌కు 1:28పైసలు పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అవుతుందన్నారు. ఇప్పటికే విద్యుత్తు బిల్లులు ప్రజలపై పెను భారం అవుతుంటే అది చాలదన్నట్టు ట్రూ అప్ చార్జీల పేరుతో పెంచడం అమానుష చర్య అని ధ్వజమెత్తారు. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో వైఎస్ జగన్ బాదుడేబాదుడు అంటూ రాష్ట్రమంతా కాలికి బలపం కట్టుకుని తిరిగి, నేడు అధికారంలోకి రాగానే తాను బాదితే ఎలా ఉంటుందో ఈ ఛార్జీల పెంపు ద్వారా స్పష్టం చేస్తున్నారన్నారు. ముఖ్య మంత్రి తీసుకున్న ఈ విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయంతో అనంతపురం జిల్లాలోని ప్రజలపై రూ. 800 కోట్ల భారం పడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.8600 కోట్లు భారం పడుతుందన్నారు. తక్షణమే ఈ ట్రూ అప్ ఛార్జీల మోతను ఆపాలని లేనిపక్షంలో జనసేన పార్టీ తరుపున పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు ఉద్యమ రూపం ఇస్తుందని హెచ్చరించారు.

## చిన్నారికి న్యాయం చేయాలి

### పలు సంఘాలు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన తెలంగాణ జనసేన నాయకులు



**హైదరాబాద్, (జనస్వరం) :** సైదాబాద్ సింగరేణి బస్తీలో దారుణ హత్యకి గురైన ఆరేళ్ళ చిన్నారికి న్యాయం చెయ్యాలని, నిందితుడికి ఉరిశిక్ష పడేలా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పలు సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షకి జనసేన పార్టీ తరపున జనసేన తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హాజరై సంపూర్ణ మద్దతు తెల్పడం జరిగింది. అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ చైత్ర కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. నిందుతున్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి జనసేన పార్టీ తరుపున డిమాండు చేస్తున్నామన్నారు.

## సొంత ఖర్చులతో పాఠశాలలో శ్రమదానం

### అభినందించిన స్కూలు సిబ్బంది, విద్యార్థులు



**అనంతపురం (జనస్వరం) :** జనసేనాని పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటి మద్ది జయరామిరెడ్డి చేపట్టిన కార్యక్రమం ప్రశంసలు అందుకుంటోంది. జిల్లా కేంద్రంలోని బుడ్డప్ప నగర్‌లో ఉన్న రాజేంద్ర మున్సిపల్ స్కూల్ అపరిశుభ్రతకు ఆనవాలుగా తయారైంది. చెత్తాచెదారంతో నిండిపోయింది. కలుపు, కంపచెట్లు అధికం కావడంతో పురుగుబుట్ట, పాములు సైతం తిరుగుతున్న దుస్థితిని చూసి చలించిపోయిన ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక సేవకు శ్రీకారం చుట్టారు. ఆ పాఠశాలలో శ్రమదానం చేయాలని సంకల్పించిన జయరామిరెడ్డి తన సొంత నిధులు రూ.25 వేలు వ్యయం చేసి ట్రాక్టర్‌తో ఆ ప్రాంతాన్ని అంత చదును చేయించారు. తాను కొంత మంది జనసైనికులతో కలిసి స్వయంగా శ్రమదానం చేశారు. పార చేత పట్టి, కలుపు మొక్కల్ని తీసి పారేసి, కంప చెట్లను తొలగించారు. చెత్తాచెదారాన్ని ఎత్తివేసి, పరిశుభ్రం చేశారు. దీంతో రాజేంద్ర మున్సిపల్ స్కూల్ రూపురేఖలే మారిపోయాయి. జయరామిరెడ్డి మాట్లాడుతూ తమ అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు నాడు ఏదైనా సామాజిక సేవా కార్యక్రమం చేయా లన్న సంకల్పంతో తాను రాజేంద్ర మున్సిపల్ స్కూల్‌లో శ్రమదానం చేయాలని సంకల్పించానన్నారు. ఈ కార్యక్రమంలో తనకు సహకరించిన చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహక కార్యదర్శి భవాని రవికుమార్, జనసేన నాయకులు మెరుగు శ్రీనివాస్, హస్సేన్, పవన్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ మార్గదర్శకంలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సేవా, సామాజిక కార్యక్రమాల్లో కూడా తాము ముందుంటామని జయరామిరెడ్డి పేర్కొన్నారు.

## పారిశుధ్య లోపం - ప్రజలకు వ్యాధులు

### జనసేన నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్

**పలాస, (జనస్వరం) :** పారిశుధ్య లోపంతో ప్రజలు రోగాలకు గురవుతున్నారని పలాస నియోజకవర్గ జనసేన నాయకులు హరిశ్ కుమార్ శ్రీకాంత్ అన్నారు. ఈ విషయంపై బుధవారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం డీఈఈ ఎన్‌వివి నారాయణకు వినతిపత్రాన్ని అందించారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో విషజ్వరాల నివారణ కొరకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేయాలని, కొన్ని సలహాలుతో కూడిన సూచనలు ఆయన ఇచ్చారు. ఇటీవల పడిన భారీ వర్షాల ఫలితంగా మున్సిపాలిటీ వార్డులలో చాలా వరకు మురికి నీరు నిల్వ ఉండడంతో, దోమలు తమ సంతానోత్పత్తిని పెంచి, ప్రజలకు వివిధ రోగాలను కలుగజేస్తున్నాయని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో డిడిటిని పిచికారీ చేయాలని కోరారు. వార్డులలో జ్వరాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను తెలుసుకొని, ప్రతి రోజూ ఆ వార్డులకు ఫాగింగ్ మెషిన్‌ను పంపాలని సూచించారు. 14 15, 16 వార్డ్ ప్రజలు నిల్వ ఉండే నీటితో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని, పద్మనాభపురం కాలనీలో ఉండే 8వ సచివాలయంకు వెళ్లి, సమస్య మీద ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలని కోరారు.

## జనసైనికులే జనసేన పార్టీకి బలం

### అనంతపురం అర్బన్ ఇంఛార్జ్, జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం నగరంలోని స్థానిక కమలానగర్‌లోని కేఫ్‌లో సైనికులందరూ వాళ్ల అభీష్టం మేరకు అనంతపురం అర్బన్ ఇంఛార్జ్, జిల్లా అధ్యక్షులు టీ.సి.వరుణ్ కార్యకర్తల్ని కలవడం జరిగింది. కార్యకర్తల యొక్క క్షేమ సమాచారాలను, పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు సలహాలను, సూచనలు ఇస్తూ పార్టీని నగరంలోని ప్రతి ఇంటా బలోపేతం చేయడానికి మేము అంద˘రమూ ముందు ఉంటానని తెలియజేస్తూ స్థానిక సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, వర్షం వచ్చినచో రోడ్లన్నీ జలమయమై చెరువుల వలె కని పించే విధంగా ఉంటాయని అలాగే పింఛన్లు, నిరుద్యోగ సమస్యలను జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్‌కి తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఇంఛార్జ్, జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పోరాటం చేస్తామని, జనసేన పార్టీ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయకృష్ణ, గిరిబాబు, బాబు, ప్రశాంత్, వినోద్, నారాయణ స్వామి, శివయ్య, నాగార్జున, నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ కమిటీ నియామకం

**అమరావతి (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా కమిటీకి పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ మంగళవారం ఆమోదం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కొటికలపూడి గోవింద రావును ఇప్పటికే నియమించిన సంగతి విదితమే. జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు ఉన్నారు.

**కమిటీ వివరాలు..**

ఉపాధ్యక్షులుగా ఇళ్ల శ్రీనివాసరావు, రామశెట్టి సురేష్, వెంగళదాసు దానయ్య, ప్రధాన కార్యదర్శులుగా కరాటం సాయి, గవర లక్ష్మి, చనమెళ్ల చంద్ర శేఖర్, నవుడు బాజీ, యంత్రపాటి రాజు, వాతాడి కనకరాజు, కార్యదర్శులుగా బోనం వెంకట నరసయ్య, గురుజు ఉమా మహేశ్వరి, అన్నం విశ్వప్రభు, అచ్యుత సత్యనారాయణ, తుట్టి రామచంద్రం, మద్దాల మణికుమార్, కేశవభట్ల విజయ్, గడ్డమణుపు రవి కుమార్, ముత్యాల రాజేష్, చిట్టూరి శ్రీనివాస్, కస్తూరి సాయి తేజస్వి, వడ్లపట్ల సాయి శరత్, తులా చిన్నబాబు, అడ్డాల కనక దుర్గారావు, దొంగా ఏసుబాబు, మేడిది మాధవ కృష్ణారావు, గాయత్రి వెంకటేశ్వరరావు, తమ్మన రామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా షేక్ ముంతాజ్ బేగమ్, ఉలుసు సౌజన్య, ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, కలపల ప్రేమ్ కుమార్, తూము నాగ విజయ్ కుమార్, బాదం కృష్ణ, మద్దు తేజ విశ్వనాథ్, ముత్యాల వాసు, కొనకళ్ల హరినాథ్ జక్కల శ్రీనివాసరావు, జెట్టి బంగారయ్య, పాల సత్య వీరాస్వామి, కాకర్ల నాని, రావి హరీష్ బాబు, తామరపు నరసింహారావు, ఉండపల్లి గోపి, బందెల రవీంద్రబాబు, గంటా వెంకట కృష్ణారావు, షేక్ అబ్దుల్ మీరావలి, వున్నమట్ల ప్రేమ్ కుమార్, సదా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

## తెలంగాణ జనసేన నాయకులకు ఘనస్వాగతం



**రామగుండం, (జనస్వరం) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులకు రామగుండం నియోజకవర్గ నాయకులు రావుల సాయి క్రిష్ణ, రావుల మధు ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంఛార్జ్ నేమురి శంకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు రామ్ తల్లూరి, అర్హం ఖాన్, ఆకుల సుమన్, వంగ లక్ష్మణ్ గౌడ్, మిరియాలా రామకృష్ణ, గోకుల రవీందర్ రెడ్డి, నందగిరి సతీష్, మహిళా విభాగం నాయకులు లిఖితకి ఘన స్వాగతం పలికారు. అనంతరం గోదావరిఖని మున్సిపల్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ రాష్ట్ర యువత సెక్రెటరీ మూల హరీష్ గౌడ్, గొట్టే మధుకర్, విశ్వ చారీ, వడ్డేపల్లి రాకేష్, మంథని శ్రవణ్, మహమ్మద్ ఇమ్రాన్, రవికాంత్, ఎమూర్ల రంజిత్, బండారి తిరుపతి, పొట్ల శశాంక్, పెగడపల్లి ప్రకాష్ జనసైనికులు పాల్గొన్నారు.

# కార్వేటి నగరాన్ని చారిత్రాత్మక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలి

### జనసేన నాయకులు యుగంధర్ పొన్నాల



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని గత నెలలో వినతిపత్రం సమర్పించిన తరువాత, కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రి వర్యులు కిషన్ రెడ్డి స్పందించి నగరాన్ని టూరిజం డెస్టినేషన్ సెంటర్‌గా చేయుటకు సంబంధిత విభాగాన్ని చర్యలకు ఉపదేశించడం ఆనందంగా ఉందని నియోజకవర్గం జనసేన ఇంఛార్జ్ యుగంధర్ పొన్నాల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్వేటి నగరం, సరిహద్దున రాజా పాలస్, వేణుగోపాల స్వామి దేవాలయం, స్కంద పుష్కరిణి ఏషియాలోనే అతి పెద్ద రెండవ కోనేరు, కామాక్షమ్మ దేవాలయం, శివాలయం, బంగారమ్మ దేవాలయం, సాయిబాబా గుడి, సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం, రాజరాజేశ్వరీ దేవాలయం, నరసింహ స్వామి దేవాలయం, కనికల్ల దానా, కృష్ణాపురం ప్రాజెక్ట్, నిస్సంకు దుర్గం, శివాలయం కాశి తోట, వరద వెంకటేశ్వర స్వామి టెంపుల్, మండపాలు, దర్బార్ హాల్, రాణి మహల్, అద్దాల మండపం, మత్స్య విలాసం, ఏనుగుల బావి, కోట చెరువు, ధర్మరాజుల గుడి, శ్రీ శ్రీ శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు వేద పాఠశాల, నాదస్వరం పాఠశాల, లాంటివి ప్రాచుర్యం పొందిన దేవాలయాలు ఉన్నవి. వీటన్నిటిని అభివృద్ధి చేస్తూ నగర వైభవాన్ని పునరునిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర మంత్రి వర్యులు నగరాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి, పర్యాటక కేంద్రంగా మార్చి, నగర వాసులకు బహుమతిగా, దేశ చరిత్రలో నిలిచి పోయే విధంగా, మండల ప్రజలు నిత్యం కొనియాడే విధంగా తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కిసాన్ నాయకులు నడింపల్లి యువరాజ్ మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయినా నగరానికి పూర్వ వైభవం తీసుకురావాలని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి రాజ శేఖర్ మాట్లాడుతూ రాజులు ఏలిన ఈ ప్రాంతం తరతరాలు గుర్తుండి పోయే విధంగా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్యదర్శి సెల్వి, నాయకులు అన్నామలై, చంద్ర, రూపేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై జనసేన పార్టీ నిరసన



**నర్సీపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర ఆధ్వర్యంలో పెద్ద బొడ్డేపల్లి కరెంట్ ఆఫీస్ వద్ద విద్యుత్ ఛార్జీలు, ట్రూ అప్ అంటూ ఛార్జీల వడ్డన మొదలు పెట్టే ప్రయత్నం పై నిరసన గళం వినిపించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ సమయంలో అంతే కాకుండా ఇసుక ధర మరింత భవన నిర్మాణదారులను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంటే ఇది చాలక కొత్తగా ఇంటి పన్నులు పెంచే దిశగా ప్రయత్నం మొదలు పెట్టేసి వెనువెంటనే ట్రూ అప్ ఛార్జీలు అంటూ సామాన్య ప్రజల నెత్తిన పెను భారం మోపడం ఎంతవరకు సబబు అంటూ జనసేన తరపున గళం వినిపించారు. 2014 నుండి 2019 వరకు వచ్చిన విద్యుత్ సంస్థ నష్టాలను ఈరోజు ట్రూ అప్ పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడం ప్రజల నెత్తిన బండరాయి వేయడమే? ఎన్నికల హామీలో భాగంగా విద్యుత్ ఛార్జీలు పెంచడం ఉండదని ఆ రోజు హామీ ఇచ్చి ఈరోజు రకరకాల పేర్లతో జనాలను అయోమయానికి గురి చేసి విద్యుత్ రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసం? సామాన్య మానవులు ఈ కరోనా కష్టకాలంలో పని దొరక్క ఇబ్బంది పడుతుంటే ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి వీటికి తోడు ఇంటి పన్ను, చెత్త పన్ను అన్నీ పెంచుకుంటూ పోతా ఉంటే మరలా వాటికి తోడు కరెంటు ఛార్జీలు పెంచుతాం అంటూ జనాభిప్రాయం సేకరణ లేకుండా ఇటువంటి చర్యలు తీసుకోవడం ఎంతవరకు కరెక్ట్? ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాతనే ఇటువంటి చర్యలకు పాల్పడడం కానీ ముందస్తు సమాచారం లేకుండా ప్రజలకు తెలియకుండా పెంచుకుంటూ పోతాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని ప్రజల తరపున గళం వినిపిస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు పూడి చక్రవర్తి, గొలుగొండ మండలం నాయకులు రేగుపండ్ల శివ, గూడెపు తాతబాబు, మారిశెట్టి రాజా, పరవాడ లోవరాజు, మోపాడచిరంజీవి, అగ్రహారపు గోవింద్, పీ.నాగు, పైల ఈశ్వరరావు, సామిరెడ్డి కిరణ్ కుమార్, కొత్తకోట రామ శేఖర్, బైన మురళి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి సంఘీభావంగా మూసాపేట్ 117 డివిజన్ లో కొవ్వొత్తుల ర్యాలీ




**హైదరాబాదు (జనస్వరం) :** చిన్నారులపైన జరుగుతున్నా దాడులకి నిరసనగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ 117 డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు నాగేంద్ర ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన, శాంతియుత ర్యాలీ నిర్వహించారు. హైదరాబాద్ లోని సైదాబాద్ సింగరేణి బస్తీలో దారుణ హత్యకి గురైన ఆరేళ్ళ చిన్నారి చైత్రకి న్యాయం చేయాలని, నిందితుడికి ఉరిశిక్ష పడేలా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. నాగేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి కష్టం వచ్చిన అక్కడ జనసేన పార్టీ ఉంటది అని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి జనసేన పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ నిరసనలో ఎన్.నాగేంద్ర (మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు), వి. రాము, పీ. గోవర్ధన్, సుదర్శన్, తేజ, ద్రాక్షయని, ముంతాజ్ వెంకటేశ్వరావు, చంటి, సురేష్, సాయి, మురళి, కిరణ్, రాజా, అంజి, వైకుంఠరావు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## హూద్ హూద్ ఇళ్ల పంపిణీలో జాప్యం ఎందుకు?

### పలాస జనసేన నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్



**పలాస, (జనస్వరం) :** ప్రభుత్వం హూద్ హూద్ తూఫాన్ వల్ల నష్టపోయిన భాదితులకు ఇల్లు మంజూరు చేస్తామని పలాస నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర, బెండి పంచాయతీ పరిధిలో ఇల్లు నిర్మా ణం చేపట్టారు. కానీ హూద్ హూద్ తూఫాన్ వచ్చి 7 సంవత్సరాలు అవుతున్న ఇంకా భాదితులుకి ఇల్లు ఇవ్వకపోవడం ఏంటి అని హరీష్ కుమార్ అన్నారు. హూద్ హూద్ తరువాత తిత్లీ వచ్చి ఇంకా నష్టాన్ని మిగిల్చిందని గుర్తుచేశారు. కరోనా లాక్ డౌన్ సమయంలో అద్దెలు కట్టలేక చాలా మంది ఇబ్బంది పడ్డారు. ఇప్పటికి పడుతున్నారని, వారికి ఇల్లు ఇచ్చివుంటే ఎంతో మేలు చేసి ఉండే వారన్నారు. అలాగే ఆ పార్టీ ఇచ్చిందా ఈ పార్టీ ఇచ్చిందా కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇస్తుందని ప్రజలకు తెలుసునని, ఇప్పటికే చేసినా ఆలస్యానికి, మరమత్తులుకి బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తక్షణమే లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని, దీనిని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకు వెళ్లి త్వరగా మంజూరు కావడానికి జనసేన పార్టీ తరుపున ప్రయత్నం చేస్తామన్నారు.

# ప్రజాసమస్యలు అధికారులకు పట్టవా..?

### జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** ప్రజాసమస్యలపైన, ప్రజల ఆరోగ్యంపైన మున్సిపల్ కార్పోరేషన్ వారికి ఇంత నిర్లక్ష్యమా అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం నియోజకవర్గం ఇంఛార్జ్ పాలవలస యశస్వి మున్సిపాలిటీ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం రెండో డివిజన్ పరిధిలోని కొత్తపేట నీళ్ళ ట్యాంక్ వద్ద హ్యాపీ బార్ ఎదురు కాలనీలో ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జనసేన సభ్యత్వ శిబిరాన్ని పెట్టి, పార్టీ సభ్యత్వాలు కూడా కొంతమందికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండో డివిజన్ ప్రజలంతా మౌలిక సదుపాయాలైన మంచినీటి కుళాయిలు లేవని, కాలువల పూడికతీత లేదని, కొందరు వస్తున్న పెన్షన్లు తీసివేశారని వాపోయారని అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, కాలువలు పూడికతీత పనులు చేయకుండా, పారిశుధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కనీసం ఆరునెలలగా కాలువల్లో బ్లీచింగ్ కూడా చల్లట్లేదని, ప్రజలందరూ సీజనల్ వ్యాధుల బారిన పడుతూ డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలతో బాధపడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా ఉండడాన్ని ఆమె అసహనం వ్యక్తం చేశారు. ప్రజల తరుపున జనసేన పార్టీ పోరాడుతోందని ప్రజల పట్ల మున్సిపల్ కార్పోరేషన్ వారు నిర్లక్ష్య వైఖరి విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఝాన్సీ వీరమహిళ ముదిలి సర్వమంగల, జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), జనసేన మైనారిటీ నాయకులు హుస్సేన్ ఖాన్, నాయకులు తాతపూడి రామకృష్ణ మాష్టారు, కిలారి ప్రసాద్, గేదెల సాయి కుమార్, దుర్గేష్, జి.పవన్ సాయి, భవాని, హబీద్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల బాదుడు, సామాన్యుడిపై పెను భారం

### రాజంపేట జనసేన నాయకులు బాలసాయికృష్ణ

**రాజంపేట, (జనస్వరం) :** జనసేన పార్టీ రాజంపేట తరపున ట్రూ అప్ ఛార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడం సామాన్యుడికి కరెంటు షాక్ లాంటిది. కరోనా తరువాత ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకి 2020లో ఇప్పటికి రెండుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 2021 మార్చిలో ఏప్రిల్ ఫిక్స్ ఛార్జెస్ అని మళ్లీ ఇప్పుడు ట్రూ అప్ ఛార్జీల అని వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం వసూలు చేయడం ఈఆర్‌సి నిబంధనలకు నిరంతరం విద్యుత్ ఛార్జీల పెంచటం అసమర్థ పరిపాలనకు నిదర్శనం, విద్యుత్ ఛార్జీలను పెంచమని నినాదంతో అధికారంలోకి వచ్చిన వైసిపి పార్టీ నేడు విచ్చలవిడిగా విద్యుత్ ఛార్జీలను పెంచడం సరైంది కాదు. విండ్ పవర్ సోలార్ పవర్ వచ్చిన తర్వాత విద్యుత్ తయారీ ధరలు భారీగా తగ్గిన తరుణంలో ముందున్న పిపిఏలను రద్దుచేసి కమీషన్ల కోసం అధిక ధరలతో విద్యుత్ కొనుగోలు చేసి ప్రజలపై భారం మోపడం, డిస్కాంలలో వచ్చే నష్టాలను కేంద్ర ప్రభుత్వం నిధిని ఏర్పాటు చేసి తిరిగి ఇస్తున్నా లక్షల కోట్ల అప్పు చేసి దానిని ప్రజలపై భారం మోపటం అవినీతికి పరాకాష్ట, రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి ధరల నియంత్రణ జరగాలి కానీ ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతున్న సామాన్యులకి నిత్యావసరాల అభివృద్ధి మోయలేని భారంగా ఉంటోంది. అలాగే వాడకం పైన మాత్రమే కాకుండా, కెపాసిటీ పైన సర్ ఛార్జీలు ఫిక్స్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జెస్ పేరిట నిరంతరం జరిగే దోపిడీ ఆపేయాలి. ప్రజలపై భారం పెంచే ప్రతిపాదనలను వెనక్కు తీసుకోవాలని జనసేన పార్టీ రాజంపేట తరపున డిమాండ్ చేస్తున్నామని రాజంపేట జనసేన నాయకులు బాల సాయి కృష్ణ మీడియాతో చెప్పారు. అంతే



కాకుండా రైతులకు బకాయిలుగా ఉన్న బిల్లులన్నీ తక్షణమే క్లియర్ చేయాలి, సామాన్య కూలీలకు పెండింగ్ బకాయిలు చెల్లించి కూలీల వేతనాలు నిర్ణీత సమయంలో వారికి అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై జనసేన పార్టీ నిరంతరం తన గళం వినిపిస్తుంది. విద్యుత్ ఛార్జీల పెంపుపై మండలం కరెంట్ ఆఫీస్ లో డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న మని అలాగే అన్ని మండలాల్లో కూడా జనసేన నాయకులు చేస్తున్నారని జనసేన పార్టీ కడప జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు చెప్పారు. అలాగే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సహకరిస్తున్న మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండ్ల రాజేష్, రాష్ట్ర చేనేత సంఘం కార్యదర్శి రాటాల రామయ్య, తాళ్లపాక శంకరయ్య, పీ. శ్రీనివాసులు, హరి, నంద్యాల రహంతుల్లా, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై వేసిన విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించాలి

### జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య

**సిద్ధవటం, (జనస్వరం) :** ట్రూ అఫ్ ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు ఛార్జీలను వెంటనే తగ్గించాలని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య డిమాండ్ చేశారు. రాజంపేట జనసేన ఇంఛార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సిద్ధవటం మండలం ఉప్పరపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాటాల రామయ్య మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాము అధికారం లోకి వస్తే కరెంటు ఛార్జీలు తగ్గిస్తామని ప్రజలపై భారం మోపం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఛార్జీలు తగ్గించకపోగా కొత్తగా ట్రూ అఫ్ ఛార్జీల పేరుతో యూనిట్ 1 రూపాయి 23 పైసలు భారాన్ని నష్టాల సర్దుబాటు పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజలపై భారం మోపడం సమంజసం కాదన్నారు. కరోనా కష్టకాలంలో పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు పెరగడం తో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇప్పుడు ట్రూ అఫ్ పేరుతో కరెంటు ఛార్జీలను అధిక రేట్లు




పెంచడం వలన సామాన్య ప్రజలు ఇంకా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి వచ్చే నెల నుండి ట్రూ అఫ్ చార్జీలు లేకుండా చూడాలన్నారు. అనంతరం జన సైనికులు ర్యాలీగా బయలుదేరి ఒంటిమిట్ట విద్యుత్ ఏయికి పెంచిన విద్యుత్ బిల్లులు వెంటనే తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల పాఠశాలకు మరమ్మతులు చేయించాలి

### జనసేన నాయకులు యుగంధర్ పొన్నాల

**వెదురుకుప్పం, ( జనస్వరం) :** వెదురుకుప్పం మండలం, పచ్చికాపల్లం పంచాయతీ, ఎర్రగుంట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రమాదపు అంచుల్లో ఉన్నదని నియోజకవర్గం ఇంఛార్జ్, రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరి కమిటీ సభ్యులు %ణతీ% యుగంధర్ పొన్నాల తెలిపారు. పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ అమరావతి నుండి అడ్మినిస్ట్రేషన్ చేస్తే పెచ్చులూడి ప్రమాదం జరగకుండా ఇంకేమి సంభవిస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు పాఠశాల ప్రమాదకర పరిస్థితిలో ఉన్నది. అధికారులు తక్షణమే పరిశీలించి తగు చర్యలు తీసుకోకపోతే చిన్నారులైన విద్యార్థులు కు విద్యనభ్యసించే మంచి వాతావరణం లేకుండా పోతుంది. ప్రస్తుతం పిల్లలు వరండాలో కూర్చొని చదువుతున్నారు. ప్రభుత్వం ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులను, స్థానిక మండల విద్యాధికారిని నాడు నేడు పరిశీలన కమిటీ



ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి అద్వాన్న పరిస్థితులు చోటుచేసుకునే అవకాశం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదటి ప్రాధాన్యత ఉన్న పాఠశాలలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వకుండా, చివరి ప్రాధాన్యత ఉన్న పాఠశాలలకు మొదటి చోటు కల్పించడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తాయని దీనివల్ల విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు, విషయాలు, విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నైతిక విలువలకు సంబందించిన విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంయుక్త కార్యదర్శి కోలారు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సతీష్, మండల ఉపాధ్యక్షులు కిషోర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మోహన్, నియోజకవర్గం అభివృద్ధి కమిటి సభ్యులు సతీష్, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పోరేషన్ బోర్డ్ మార్చినా తీరుమారలేదు

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన విజయనగరం ఇంఛార్జ్ పాలవలస యశస్వి ఈ మధ్య కొన్ని డివిజన్లలో పర్యటించారు. ఈ పర్యటనల్లో భాగంగా నగరపాలక సంస్థ నుండి ప్రజలు పడుతున్న కొన్ని ఇబ్బందులను గుర్తించారు. గురువారం ఉదయం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు కాసేపు శాంతియుతంగా ధర్నా చేపట్టి, అనంతరం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ ప్రసాదరావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన విజయనగరం మున్సిపాలిటీ నుండి కార్పోరేషన్‌గా కార్యాలయానికి బోర్డ్ మార్చారే తప్ప నగరపాలక సంస్థ తీరుమారలేదని, వీధుల్లోను, కాలువల్లోను బ్లీచింగ్ వేయట్లేదని, కాలువల్లో పూడికతీత పనులు చేపట్టట్లేదని, కనీసం కొన్ని ఇళ్లకు కుళాయిల కనెక్షన్లు ఉన్నా నీళ్లు రావట్లేదని దుయ్యబట్టారు. అధికార పాలకవర్గం ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజల బాగోగులు మరిచారని, జనసేన కేవలం ఎన్నికల్లో మాత్రమే ఓడిందని, నిత్యం ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ తీరుమార్చుకొని నగరాన్ని అనారోగ్య నగరంగా కాకుండా ఆరోగ్య నగరంగా ఉంచాలని లేదంటే ప్రజాసమస్య ఎక్కడుంటే అక్కడ జనసేన పార్టీ పోరాడుతోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), మజ్జి శివశంకర్, రవితేజ, తాతపూడి రామకృష్ణ మాష్టారు, కిలారి ప్రసాద్, బూర్లీ విజయ్, చరణ్, పవన్, గేదెల సాయికుమార్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడికి ఆర్థిక సహాయం అందించిన జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ విభాగం



**మదనపల్లి (జనస్వరం) :** మదనపల్లి పట్టణానికి చెందిన నాయ్ని లోకేష్ బాబు ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత చిరు ప్రయత్నంగా ఆదుకోవాలని, అతని మందుల ఖర్చులకు సహాయపడాలని జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారి దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి తక్షణ సహాయంగా రూ.15,000/- నగదు మొత్తాన్ని లోకేష్ కుటుంబానికి అందజేయడం జరిగింది. దారం అనిత మాట్లాడుతూ విదేశాలలో ఉంటూ సహాయం అని తెలియగానే స్పందించే జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా 30 రోజుల్లో 30 ప్రాంతాల్లో 30 సేవా కార్యక్రమాలను గుర్తూ చేస్తూ, వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దాతలు రామ్ రంగా, శ్రీకాంత్ బీనేని, మలిశెట్టి మల్లికార్జున, సాయిలకు ధన్యవాదములు తెలియజేశారు.

## జనసేన పార్టీలోకి చేరికలు



**అనంతపురం, (జనస్వరం) :** బాధ్యతగల యువతతోనే రాజకీయాల్లో మార్పు సాధ్యమవుతుందని జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక సప్తగిరి సర్కిల్‌లో ఉన్న బాలాజీ రెసిడెన్సీ లోని పార్టీ కార్యాలయంలో అనంతపురం అర్బన్ ఇంఛార్జ్, జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్ చేతుల మీదుగా అఖిల్, రామంజి, ధనుంజయ, జశ్వంత్, హర్ష, బాబా ఫక్రుద్దీన్, ముక్తార్, కాజా, చరణ్ తేజ, చిన్న జాఫరీ, యువకులకు కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం శుభ పరిణామమని, జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ధృతరాష్ట్ర పాలన అంతం చేయాలంటే అది పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమవుతుందన్నారు. సామాన్యుల కోసం తన విలాసమైన జీవితాన్ని వదులుకొని సామాన్య ప్రజలకు అండగా నిలవడానికి వచ్చిన పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. యువతతోనే రాజకీయం చేయించగలగే సత్తా ఉన్న ప్రజా నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క పవన్ కళ్యాణ్ అని, రాష్ట్ర అభివృద్ధి ఆయనతోనే సాధ్యమవుతుందని ఆకాంక్షతో యువత పార్టీలోకి రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, కార్యదర్శులు రాపా ధనుంజయ, కె. సంజీవ రాయుడు, ఇంద్ల కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి అవుకు విజయ్ కుమార్, జనసేన నాయకులు పొదిలి బాబురావు, ముప్పూరీ క్రిష్ణ, పెండ్యాల చిరంజీవి, అంజి, మురళి, సంతోష్, శేషాద్రి పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలను తగ్గించాలి

**చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ**

**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడానికి ప్రభుత్వం పూనుకోవడంపై చిత్తూరు జనసేన ఆధ్వర్యంలో నిరసన తెలియజేసారు. ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి విద్యుత్ సరఫరా కేంద్రం వరకు ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఏడికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి కొట్టె సాయి మాట్లాడుతూ కరోనాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆదాయాలు పడిపోయాయి జీవనమే కష్టంగా మారింది. ఈ స్థితిలో ప్రజలను ప్రభుత్వాలు ఆదుకోవాలి. పన్నులు రద్దు చేయాలి. ఉపశమనం కల్పించాలి. ప్రజల ప్రాణాలు కాపాడాలి. వైద్య సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలి. కాని దానికి భిన్నంగా రాష్ట్రంలో ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై పన్నుల భారాన్ని మోపారు. నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ సంస్థకి నష్టాలు వచ్చాయని, ఆ నష్టాలను ప్రజల నుంచే వసూలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం, వసూళ్ళకు పూనుకోవడం అన్యాయమైన చర్య అని అన్నారు. అలాగే యూనిట్ ఛార్జ్ ఎంత పడితే అంతకి రెట్టింపు ట్రూ అప్ పేరుతో బిల్లులు వస్తున్నాయి. సామాన్యులకి, మధ్య తరగతి ప్రజలపై విపరీతంగా భారం పడింది. నష్టాలు రావడానికి ప్రజల కారణం కాదు, నష్టాలు రావడానికి ప్రభుత్వ విధానాలు కారణం. ఐనా ఎప్పుడో నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన నష్టాలకి ఇప్పుడు డబ్బులు వసూలు చేయడం అనేది మరి అన్యాయమైన విషయం. ఈ రకంగా బిల్లులు వస్తుంటే ప్రజలు చెల్లించే స్థితిలో లేరు. కావున తక్షణమే పెంచిన ట్రూ అప్ ఛార్జీలను ఉపసంహరించి నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఒక వైపున ప్రజలు కరోన ప్రభావంతో ఆర్థికంగా చితికి పోయి ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ప్రజల్ని ఆదుకోవడం పోయి ఇలా అన్ని పెంచుకుంటూ పోవడం అనేది చాలా దుర్మార్గమైన విషయం అని తెలియచేసారు.

## మహిళల భద్రతను గాలికి వదిలేశారు

- **రాష్ట్రంలో మహిళలపై దాడులు నిత్యకృత్యమయ్యాయి.**
- **మహిళలపై నేరాలు విపరీతంగా పెరిగాయి.**
- **దేశంలోనే మహిళలపై జరుగుతున్న దాడుల్లో ఆంధ్రదే అగ్రస్థానం**
- **విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన నాయకులు**

**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక పండిట్ నెహ్రూ బస్టాండ్ కూడలిలోతుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్రంలో మహిళలపై వరుసగా జరుగుతున్న దాడుల గురించి క జనసేన పార్టీ విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థులు, అమ్మ వారి ధార్మిక సేవ మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ నాయకురాలు మల్లెపు విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు నిత్యకృత్యమయ్యాయన్నారు. మహిళలపై నేరాలు విపరీతంగా పెరిగాయని, దేశంలోనే మహిళలపై జరుగుతున్న దాడుల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, నేరస్తులు విచ్చలవిడిగా ధైర్యంగా రోడ్లపై తిరుగుతున్నారన్నారు. మహిళలంటే సీఎం జగన్ కి గౌరవం లేదన్నారు. మహిళల భద్రత రక్షణ గాలికి వదిలేసి పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. మహిళ రక్షణ జగన్ పాలనలో ప్రచారానికే పరిమితం అయిందని వాపోయారు. "దిశ"తో మహిళలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దిశ చట్టం వల్ల ఒక్కరికైనా శిక్షలు వేశారని ఒక్కరైనా సరే సకాలంలో కాపాడగలిగారా..? అని ప్రశ్నించారు.



నగర ఉపాధ్యక్షులు వెన్న.శివశంకర్ మాట్లాడుతూ వైసీపీ చేసే కార్యక్రమాల్లో రికార్డింగ్ డాన్సులు, అర్ధనగ్న నృత్యాలు ఎక్కువ అయ్యాయన్నారు. సీఎం, డీజీపీ, హోంమంత్రి నివాసం ఉండే గుంటూరు జిల్లాలో మహిళలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయంటే ఇంకా రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఏవిధంగా ఉంటుందని ప్రశ్నించారు. దివ్య తేజస్విని ఘటనలో గాని, రమ్య ఘటనలో గాని, సీతానగరం ఘటనలో గాని దోషులు కనీసం పట్టుకొని శిక్షించగలిగారని విమర్శించారు. రాజధాని అమరావతి కోసం ఉద్యమించిన మహిళలపై మానవత్వం లేకుండా ఈడ్చిపడేసిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. బొల్లిశెట్టి వంశీ కృష్ణ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో నేరస్తులకి భయం లేకుండా పోయిందన్నారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనప్పుడు రాష్ట్రంలో మహిళలకు రక్షణ జగన్ పాలనలో సాధ్యమయ్యే పనేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర ఉపాధ్యక్షులు వెన్న శివ శంకర్, కమల స్వామినాథన్, సయ్యద్ మొబిన, బొలిశెట్టి వంశీకృష్ణ, విజయ్ కుమారి, కృష్ణ మోహన్, ఆలియా బేగం, కామేశ్వరి శిరీష, రేవడి రమాదేవి, ఉదయలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఉమా మహేశ్వరి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## లెక్కలు చూపించండి మంత్రి గారూ..?

**దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లికి జనసేన పార్టీ అమ్మవారి ధార్మిక సేవ మండలి సూటి ప్రశ్న..**

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ అమ్మ వారి ధార్మిక సేవ మండలి శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండలి సభ్యులు కరిమి కొండ శివ రామకృష్ణ మాట్లాడుతూ 2020 దసరా ఉత్సవాల్లో సీఎం జగన్ రూ.70 కోట్లు ఆలయ అభివృద్ధికి మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంత వరకు నిధులు వస్తే ఏ ఖాతాలో జమ అయ్యాయి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్, ఈవో సమాధానం చెప్పాలని, చీరల బహిరంగ వేలం పాటలో కూడా అమ్మవారి ఖజానాకు గండి పడిందని ప్రశ్నించారు. కరోనాకు ముందు ఏడాదికి దేవస్థానం వారే నిర్వహణ చేయడం వల్ల నాలుగు కోట్ల 70 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని, కరోనా సమయంలో రూ.కోటి 70 లక్షల రూపాయల ఆదా యం వచ్చిందని మరి ఈ ఏడాది బహిరంగ వేలం మూడు కోట్ల పది లక్షల రూపాయలకి వేయడం వలన అమ్మవారికి ఏడాదికి రూ.కోటి 60 లక్షల నష్టం అంటే రెండు సంవత్సరాల వేలానికి రూ. మూడు కోట్ల 20 లక్షలు అమ్మవారి ఆలయానికి చీర ల ద్వారా నష్టం కాదా అని సూటిగా ప్రశ్నించారు. దీనిపై పాలకమండలి ఎందుకు స్పందించ లేదో అని అన్నారు. ఆలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు నేరుగా భర్తీ చేసే అధికారం ఆలయ ఈవోకి లేదని, సీఎం అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, దాని ద్వారానే భర్తీ చేయాలని తెలియజేశారు. ఇలా నేరుగా భర్తీ చేయడం అంటే సీఎం నిర్ణ




యాన్ని బేఖాతరు చేయడం కాదా అని అన్నారు. శానంపూడి శిరీష మాట్లాడుతూ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ శానిటేషన్ కాంట్రాక్ట్ ఖరారు చేసే విషయంలో నిబంధనలను పక్కదారి పట్టించి అడ్డగోలు నిర్ణయం ఈవో ఏ విధంగా తీసుకున్నారని, మంత్రి మాట ఈవోకి శిరోధార్యం అయిందని, సెక్యూరిటీ డొల్లతనంగా మారిందన్నారు. టీవీ9లో వార్త ప్రసారం అయితే ఇంతవరకు ఏం చర్యలు తీసుకున్నారో భక్తులకు సమాధానం చెప్పాలని కోరారు. అమ్మవారి ఆలయంలో భక్తులకు వసతి ఏర్పాటు ఎందుకు చేయలేకపోతున్నారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయం అయిన అమ్మ వారి ఆలయానికి భక్తులు వసతికి కూడా నోచుకోలేక పోవడం మంత్రి వైఫల్యం కాదా అని ప్రశ్నించారు., ఆలయ అభివృద్ధి అంటే అమ్మవారి ఆదాయాన్ని దోచుకోవడమా? అని అన్నారు. అమ్మవారి ఫిక్స్ డిపాజిట్లు రూ.45 కోట్లపై కన్నేశారని, దసరా ఉత్సవాల ప్రారంభం నుండి ఉచిత ప్రసాదం, అన్నప్రసాద వితరణ ప్రారంభించాలన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు హ్యాండ్ శానిటైజేషన్, టెంపరేచర్ చెక్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దసరా ఉత్సవాల్లో ఎటువంటి గందరగోళం లేకుండా భక్తులకు సౌకర్యవంతంగా అమ్మవారి దర్శన భాగ్యం కలిగించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని (పోలీస్, రెవెన్యూ, వీఎంసీ) అన్నారు. రాబోయే దసరా ఉత్సవాల్లో అమ్మవారి సొమ్మును తాత్కాలిక కాంట్రాక్టుల రూపంలో దోచుకోవడానికి మంత్రి వెల్లంపల్లి దండుపాళ్యం గ్యాంగ్ సిద్ధమైయ్యారని, ఈవో భ్రమరాంబ, మంత్రి సూచించిన వారికి కాంట్రాక్టులు కట్ట పెట్టొద్దని, ఏ కాంట్రాక్ట్ అయినా పారదర్శకంగా టెండర్లు ఖరారు చేయాల్సిందన్నారు. అమ్మ సొమ్మును కాపాడాల్సిందేనన్నారు. జమ్మి దొడ్డి ప్రాంగణంలో ఉన్న పరిపాలన ఆఫీసును ఆలయ ప్రాంగణంలోకి మారుస్తున్నారని అందువలన జమ్మి దొడ్డి భవనాలను మొత్తం యాత్రికుల బస కింద ఏర్పాటు చేయాలని సూచించారు. పరిపాలన విభాగాలు కోసం తాత్కాలిక కార్యాలయం కాదు.. శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే దసరా ఉత్సవాల్లో జనసేన ధార్మిక సేవ మండల వారికి సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. తమ్మిన రఘు మాట్లాడుతూ పాత శివాలయం అభివృద్ధి పనుల కోసం మంజూరైన రూ.90 లక్షలు రంగులు వేయడానికి సరిపోయాయాని, అధికారులు రూ.90 లక్షలుతో ఏం అభివృద్ధి పనులు చేశారు? ఒక్క రంగులు వేయడం తప్పు..? ప్రశ్నించారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ హయాంలో రూ.90 లక్షల అభివృద్ధి పనులంటే శివాలయానికి రంగులు వేయడమేనా? అని అన్నారు. రూ.90 లక్షలతో ఎవరి చేతి వాటం ఎంతో దేవాదాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలో ధార్మిక సేవ మండలి సభ్యులు పవన్ సాయి శర్మ, విజయ లక్ష్మి, ఉదయ లక్ష్మి, అడ్డగిరి పుల్లారావు, రమేష్, ఎం. కనకారావు, రమాదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యల సాధన కోసం కృషిచేస్తాం

**జనసేనపార్టీ చేనేత రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్**



**విశాఖపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం విశాఖపట్నం భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఎండాడ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర నాయకుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి చేనేత రాష్ట్ర కార్యదర్శి రవిప్రకాష్ హాజరై, చేనేత సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మిగనూరు జనసేన పార్టీ నియోజకవర్గ మీడియా ఇంఛార్జ్ గానిగ బాషా తెలిపారు. చేనేత రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి పిఏసి చైర్మెన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర చేనేత వికాస్ విభాగం చైర్మెన్ చిల్లపల్లి శ్రీనివాసరావు హాజరై రాష్ట్రంలో నేతన్నలు పడుతున్న అవస్థల గురించి చర్చించినట్లు తెలిపారు.